
# దీపం చెప్పిన కథలు

గోపిని కరుణాకర్




## అడవిలో మానుగాడు!

వానలో తడిసిన యాపచెట్టు కొమ్మల్ని ఇదిలించింది. పలపలా చినుకులు రాలినాయి.

రాశింటి దీపం తలాడిస్తా కత చెప్పడం మొదలెట్టింది.

ఆపొద్దు మాపటేల వానపడింది. నాలుగు చినుకులకే ఊరంతా మట్టివాసనతో పలవరిస్తా వుండాది.

పీలేరు తల్లి లోగొంతుతో గలగలా పాటనందుకునింది.

కొండలూ, చెట్లూ బిత్తలతో స్నానమాడినాయి. నేలతోపాటూ మనసూ తడిసిపాయింది.

వాలిపాయిన బీరతీగను పందిలికి అల్లిస్తా వుండాడు పీరుబాబు.

"బాబూ... నీతో పనుండాది ప్యాంటూ, చొక్కాయి ఏసుకో. ఎండి సామాను అంగిడికి పొయిరావల్ల" అంటా ఉరుములా వచ్చింది చిన్నత్త.

చిన్నత్త కళ్లల్లో కడిగిన ముత్తెంలాంటి ఆకాశం తొంగి చూస్తా వుండాది.

కరువుపెట్టింది. సేద్దిం పనులేమి లేకపోవడంతో చిన్నత్త కూడా పీలేరుకు వచ్చేసింది. గర్నమెంటు హాస్టల్లో పిలకాయలకి వంట చేస్తింది. నెలకి ఏడునూర్లు జీతం.

ఇద్దరం ఇంట్లోకి వస్తిమి. కల్లేణమ్మ కాఫీ పెట్టి ఇచ్చింది. చిన్నత్త గలాసు తిప్పి తిప్పీ వూపుకుంటా తాగతా వుండాది.

"ఎండి సామాను అంగిడికి ఎందుకత్తా? నీ అల్లుడ్ని నేను వుండాను గదా! ఏం కావాలో చెప్పు? కాళ్లకు గజ్జెలా? ముక్కుకి ముక్కరా? నడుముకు వడ్డాణమా? ఏం కావాలో చెప్పు?" అని యగతాళి చేసినాడు.

"ముసిలిదాన్ని నాకెందుకుగాని, అవన్నీ నీ పెండ్లానికి కొనియ్యి. నాకు మనవరాలు పుట్టింది. గవర్నమెంటు ఆసుపత్రిలో నా కోడలు తీర్త మాడిందంట. నీ బామ్మర్ది కూతురు పుట్టిందని తెలిసి ఆ పక్కకు రాలేదంట. కొడుకు పుట్టుంటే ఏడు గుర్రాల మింద సవారి తీస్తా



## ఊకదంపుడు

ఒకప్పుడు ఎన్నో సినిమాల్లో నటిస్తేకాని యాక్టర్లకు పేరొచ్చేది కాదు. మీడియా కవరేజి చాలా తక్కువగా వుండేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఒక్క సినిమాలో కూడా నటించకుండానే మీడియాలో పేరు మారుమోగిపోయేలా చేసుకోవచ్చు. దివ్యాఖోస్లా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న నటి. అప్పుడే ఇంటర్వ్యూల్లో తన అభిప్రాయాలను ఊదరగొట్టేస్తోంది. అందులో విషయాలేముంటాయి మామూలే. 'నా బలం దేవుడు, నా బలహీనత ఐస్‌క్రీంలు, నేను ప్రేమించేది. నా కుటుంబాన్ని, ద్వేషించేది చాడీలు చెప్పేవాళ్లని' ఇలా పత్రికల్లో కనిపిస్తోంది.

వచ్చుండు!'' అని కొడుకుని తిట్టుకుంటా కాఫీ తాగి గలాసు కిందపెట్టింది.

''అయ్యో ఆడబిడ్డా! ఆడబిడ్డగా పుట్టేకంటే అడవిలో మానై పుడితే బాగుండు'' అని నిట్టూర్చింది కల్లేణమ్మ.

''ఏంది కల్లేణా అట్టంటావు. ఆడదానిగా పుడితేనేమి. మగాడిగా పుడితేనేమి. ఒగరిమింద ఆధారపడకుండా మన కాళ్లకింద మనం మొగలాయిలా బతకల్ల. కొడుకైతే కుచ్చుల కుల్లాయి పెడతాడా? నాకూ వుండాడు కొడుకు ఏం చెయ్యను? సస్తే కొరివి పెట్టి ఆస్తి తన్నకపొయ్యేదానికి గుంతకాడ నక్కలా కాసుకోని వుంటాడు తప్పనిచ్చి ఎందుకూ పనికిరాడు'' అనింది చిన్నత్త.

''మొగలాయి లాంటి మాట చెప్పినావు అత్తా!'' అన్నేడు పీరుబాబు.

''నువ్వు లెయ్యి పీరుబాబు. నా మనవరాలికి కాళ్ళకు గజ్జెలు కొనల్ల. అంతేకాదు, నా మనవరాలి పేరుమింద పాసుబుక్కు తీసియ్యి. జీతం దుడ్డు బేంకిలో వేస్తాను'' అని తొందరపెట్టింది.

***

ఇంతకుముందు ఒగరోజు పీరుబాబు పల్లెకి పొయినాడు. అప్పుడు చిన్నత్త తన కష్టాల్ని చెప్పుకోని ఏడ్చింది.

'కుక్కకి ముద్ద విసిరితే ఇసోసంగా పడుంటుంది పీరుబాబు. పాముకి పాలు పోసి పెంచితే అది ఇసాన్ని కక్కితింది. నీ బామ్మర్ది నన్ను బతకనీడు పీరుబాబు'' అని కండ్ల నీళ్ళు పెట్టుకోని ముక్కుసీదింది.

''గొబ్బు నాసవితి లేసిపో ఈన్నుంచి. సంగటి ముందు కుర్చున్నాడు. నాలుగు ముద్దలు తిన్నిస్తావా లేదా?'' అని కసురుకునింది చిన్నవ్వ.

ఆ మాటతో లేసి లచ్చుమవ్వ ఫోటోకాడ కుర్చునింది. ఫోటోకి వేసిన పూలు ఎండిపొయిండాయి.

''ఎందుకు నాకు ఈ పాపిష్టి జన్మనిచ్చినావు తల్లీ! ఒక సుఖంలేదు. ఒక సంతోసం లేదు. ఎల్లకాలము ఒగటే బతుకు. నువ్వు వున్నంత కాలం నాకు ఏ దిగులు లేకపోయ. నడుముకు వడ్డెణం వుండె, వంకీలుండె, రెండు పేట గొలుసుండె, పాలూకూడు పెట్టి పెంచితివి'' అని మల్లా ఏడుపునందుకునింది.

''ఏమవ్మా... దీనితో నాకు వచ్చింది. సుక్కురారం పూట ఏడస్తా వుండాది. ఇంటి ఆడబిడ్డ అట్లా ఏడొచ్చునా?'' అని పొండ్లు కొరికింది చిన్నవ్వ.

''అందురూ నన్నే పట్టుకోని కొట్టండి తల్లులాల! కట్టుకున్నోడో కొట్టేదే, కడుపున పుట్టినోడు కొట్టేదే. కొట్టికొట్టీ నా వొళ్ళు వూనం చేస్తిరే'' అని చేతులు తిప్పి తిప్పి ఏడస్తా వుండాది.

సంగటి తినేసి వచ్చి చిన్నత్త పక్కన కుర్చున్నాడు పీరుబాబు.

''నా కడుపులో అగ్గేసినాడు పీరుబాబు నీ బామ్మర్ది'' అనింది చిన్నత్త.

''నేను వచ్చినాను కదా! నీ కడుపులో పాలుపోస్తాను. ఎందుకు నీకు దిగులు' అన్నేడు పీరుబాబు.

''మాయమ్మ నన్ను అబ్బురంగా చూసుకునింది. పూలమింద నడిపించింది. ఈ ముసిలోడు నా గొంతు కోసినాడు'' అని గొర్రైలతాతని తిట్టింది.

''నేను చేసిన తప్పేమో నువ్వు చెప్పు అబ్బోడా? ఒకడే కొడుకు. టెంకాయి నీళ్ళు ఊరే బాయి. బంగారట్లా భూమి. కష్టపడి పెండ్లాన్ని సాక్కుంటాడు గదాని దీన్ని కట్టబెడితి. బాగుపడతారని ఆశిస్తిని గాని, దీన్ని సంపుకుతింటాడని కలగంటినా?'' అన్నేడు గొర్రైలతాత.

చిన్నత్తని పెద్దగొట్టిగింట్లో వెంకటరవణ మామకిచ్చి పెండ్లి చేసినారు. వాళ్ళ కాపరం మూడు నాళ్ళకే మూడు దావలైంది. రెండో పెండ్లి చేసుకోని చిన్నత్తని వదిలేసినాడు. ఆడ వున్నన్నినాళ్ళు చిన్నత్తని భలే కొట్టేవాడంట. కండకండగా కాల్చుకు తినేవాడంట.

నిండు కడుపుతో అమ్మగారింటికి వచ్చేసింది చిన్నత్త.

రవిగోడ్ని కనింది. వాడ్ని సాకేదానికి ఎన్నో అగచాట్లు పడింది. కూలి చేసింది. నాలిచేసింది. మగోడు మాదిరి మేడిపట్టి మడక దున్నింది. అండ దీసింది. నొగల్లో కుర్చోని బండి తోలింది. మోకు మింద మింద కుర్చోని కపిలి తోలింది.

వుత్త చేతులతో వచ్చి రాయిరాయిగా ఆస్తి కూడపెట్టింది. రవిగోడ్ని పెంచి పెద్దవాడ్ని చేసింది.

వాడు వొట్టి వోగునాయాలు. సారాయి తాగేది. సీట్లు ఆడేది. ఎర్రటి ఎండలో చిన్నత్త చెమట తీసి సంపాయిస్తే, వాడు కోడి చిల్లాడినట్టు ఆస్తినంతా చిల్లాడేస్తా వుండాడు.

''ఈ సమచ్చరం వానదేవుడు కండ్లు తెరవబట్టి ఫలితం చేతికొచ్చింది. అయిదువేలు దాకా కండ్ల జూస్తి. ఆ దుడ్డు ఇమ్మని రోజూ గలాటే! ఆ దుడ్డు నా దెగ్గిర ఎక్కడుండాది? నువ్వేగదా బేంకీలు వేసింది.

ఆస్తిని వాడిపేరుమింద రాసి ఇవ్వాలంట. రాసిస్తే ఉప్పురాళ్ళకు ఆరతికప్పూరం పట్టేస్తాడు. వుట్టి వోగు నాకొడుకు పుట్టినాడు పీరుబాబు. ఎట్లా కొట్టినాడు చూడు?'' అని పైటతీసి చూపించింది.

వీపుమింద, భుజాలమింద దెబ్బలు గదులు కట్టినాయి. పీరుబాబుకి వొళ్ళు మండిపోయింది.

''ఇట్లా కొడతా వుంటే మీరంతా వేడిక చూస్తా వుంటిరా? పట్టుకోని నాలుగు తన్నగూడదా?'' అన్నేడు కోపంగా పీరుబాబు.

''మీ నాయన పట్టుకోని కొట్టినాడు. వూసూసుగా వండాడు. రెండు దెబ్బలేస్తే వూపిరి పోతుందని మీనాయన కాళ్ళకి అడ్డంపడింది'' అన్నేడు గొరైలతాత.

''మొగినిమింద ఇరిగిపొయినట్టే, కొడుకుమింద మనసు ఇరిగిపొయింది. పీలేరులో నాకు ఏదో ఒగదోవ చూపించు పీరుబాబు. నా కాళ్ళమింద నేను బతుక్కుంటాను'' అనింది చిన్నత్త.

ఇంతలో పెద్దింట్లోకి కుక్క దూరింది.

''చేయ్... పాడు పెట్టకుక్క. రెండు దినాలనుంచి ఇక్కడ్నే కాలబడి వుండాది. రాముడు ఇసుకో... ఇసుకో'' అంటూ రాముడ్ని వుసికొలిపింది చిన్నవ్వ.

'భౌ భౌ'మని ఆకాసివలా దాని దెగ్గిరికి దూసుకుపొయ్యి 'తుస్సుమని' సల్లబడిపొయినాడు. దాని

''అత్తా బీగంచెవి ఇంగా! రవిగోడు చీట్లు ఆడేదానికి చెలంల్లెకి పొయినాడు. ఆయమ్మి ఆవును పట్టుకోని మడికాడికి పొయింది. వస్తానే చెప్పు. మీ అమ్మ మొగలాయిరా! రోషం కలిగింది. ఒగరి నీడన బతికే రకం గాదు అని చెప్పు''

ముడ్డిసుట్టకారం 'కుయ్‌కుయ్‌'మని తిరిగినాడు.

''నాబట్టకొడుకు సాయిబులపల్లెలో పెట్టకుక్కని జతేసుకోని వచ్చినాడు. కుండల్లోకి జొరబడి ఎంగిలి చేసేస్తింది. ఈ పెట్టకుక్కతో వేగలేక చస్తా వుండాను'' అంటూ దుడ్డుకట్టె విసిరింది చిన్నవ్వ.

కట్టెపొయ్యి కుక్కలమింద .పడింది 'కయ్... కయ్'మంటా ఈదిలోకి పొయినాయి.

ఒకదాని వెంట ఒకటి చింతచెట్టు కిందికి చేరినాయి. ముద్దుముద్దుగా కరుసుకుంటా కేళీవిలాసంగా వుండాయి.

''పయనంకాపోత్తా! మాపటేల పీలేరుకి పదాం. నాకు మల్లా నైటు డ్యూటీ వుండాది'' అన్నేడు పీరుబాబు.

చిన్నత్త అక్కడినుంచి లేసి ఇంటికి పొయింది.

గంటేసుకోనుండే కుక్కలమింద ఇంగ మూడు పోతుకుక్కలు పడినాయి. ఒకటే కాట్లాట. దుమ్ము పొగలు పొగలుగా రేగింది.

ఆముదం పెట్టి ఆనగ దువ్వి, చీర మార్చుకోని గుడ్డసంచి చేతపట్టుకోని వచ్చింది చిన్నత్త.

''అత్తా బీగంచెవి ఇంగా! రవిగోడు చీట్లు ఆడేదానికి చెలంల్లెకి పొయినాడు. ఆయమ్మి ఆవును పట్టుకోని మడికాడికి పొయింది. వస్తానే చెప్పు. మీ అమ్మ మొగలాయిరా! రోషం కలిగింది. ఒగరి నీడన బతికే రకం గాదు అని చెప్పు'' బీగంచెవి చిన్నవ్వ చేతిలో పెట్టింది.

అట్లా పీలేరుకి వచ్చేసింది రోషం కలిగిన చిన్నత్త.

వెండి గొలుసులు కొనుక్కోని ఆసుపత్రికి వచ్చింది చిన్నత్త. ఉయ్యాల తొట్టెలో ఆడుకుంటా వుండే బిడ్డని ఎత్తుకోని ముసిరిపోయింది.

కాళ్ళకి గొలుసులు తొడిగింది. ఆ పిల్ల కాళ్ళు ఆడించేసరికి అవి ఘల్లుఘల్లున మోగినాయి. చిన్నత్త ఆనందం అంతా ఇంతా కాదులే!

తల్లి దెగ్గిరికి వచ్చే ధైర్యంలేక ఇదంతా దూరంగా నిలబడుకోని చూస్తా వుండాడు రవిగోడు.

అని తలాడస్తా కత చెప్పింది రాశింటి దీపం.

★

